PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 81 | 04 శనివారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# రాయలసీమ ప్రాంతాన్ని 'ఉక్కుసీమ'గా మారుస్తా




- 'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం
- జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం
- సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మాణం
- సీమలో పారాల్సింది రక్తం కాదు..నీళ్లు - మావిగన్, విజయవాడ..రేపు మరేంటో
- జగన్ తీరుపై పరోక్షంగా విమర్శలు - సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

## ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు

శంగవరపుకోటలో వర్చువల్‌గా ప్రారంభించిన చంద్రబాబు

రాష్ట్ర అభివృద్ధికి కీలకం అన్న హోంమంత్రి అనిత




**విజయనగరం,జూలై3ప్రజా సీమ :**

ఏపీలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు పడింది. శుక్రవారం జిల్లాలోని శృంగవరపుకోట మండల పరిధిలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కడప జిల్లా జమ్మలమడుగు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా భూమిపూజ చేశారు.

మిగతా 2లో...

## ఉగ్రవాదాన్ని ఎగదోయడం మానుకోండి

### సింధుజలాలపై పాక్ ప్రేలాపనలపై భారత్ మండిపాటు

**న్యూఢిల్లీ,జూలై3ప్రజా సీమ :**

సింధు జలాల్లో తమ వాటా తీసుకొంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ పాక్ మంత్రి ముసాదిక్ మాలిక్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. దాయాది దేశం ఉగ్రవాదాన్ని ఎగదోయడం, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహించడం మానుకొనే వరకు సింధు జలాల నిలిపివేత కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఉగ్రవాదం విషయంలో తమ వైఖరిలో ఎటువంటి మార్పు లేదని తేల్చి చెప్పింది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం చట్టబద్ధమైన నిబంధనలు కట్టుబడి ఉంటుందని తెలిపింది. దానిని ఏకపక్షంగా నిలిపివేయడం గానీ.. సవరించడం గానీ సాధ్యం కాదని పాక్‌కు చురకలు అంటించింది.

మిగతా 2లో...



## రుషికొండ ప్రాజెక్టును అభివృద్ధికి చర్యలు

ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ తరహాలో అప్పగింత

ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి అవకాశం

## అవినీతి, స్కామ్‌లకు చంద్రబాబు బ్లూప్రింట్


అమరావతి రాష్ట్రానికి గుబండగా మారనుంది

నిజానికి అక్కడి నేలలు కట్టడాలకు పనికిరావు

అమరావతికి పెట్టే నిధుల్లో 10 శాతంతో మావిగన్ అద్భుతం

మీడియా సమావేశంలో వైసిపి కో ఆర్డినేటర్ సజ్జల వ్యాఖ్యలు

**అమరావతి,జూలై3ప్రజా సీమ :**



అవినీతి, స్కామ్‌లకు చంద్రబాబు బ్లూప్రింట్ తయారుచేసుకున్నారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండి పడ్డారు. అమరావతి రాష్ట్రానికి గుదిబండ.. కానుందని, స్కామ్‌లు చేయడానికే అమరావతి పెట్టారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అమరావతిలో పెట్టే నిధుల్లో 10 శాతం మావిగన్‌లో పెట్టినా ఎంతో అభివృద్ధి చేయొచ్చన్నారు. మావిగన్‌పై వైఎస్ జగన్ మరోసారి స్పష్టత ఇచ్చారు. ప్రపంచస్థాయి రాజధాని అన్న చంద్రబాబు ఇప్పుడు మున్సిపాలిటీ అంటున్నారు. రాజధానికి ప్రభుత్వ భూమి ఉంటే మంచిదని వైఎస్ జగన్ అన్నారు. అమరావతి నేల రాజధానికి పనికిరాదని గతంలో చాలా మంది చెప్పారు. అమరావతి నేల కుంగిపోతుంది.. ఇది ప్రమాదకరం.

మిగతా 2లో...



## గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు


వెలుగులోకి జైష్-ఎ-మహ్మద్ కుట్ర

మధ్యప్రదేశ్‌లో 8 మంది అరెస్ట్

**గాంధీనగర్,జూలై3ప్రజా సీమ :**

గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు కోసం ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహ్మద్ చేసిన కుట్ర వెలుగులోకి వచ్చింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్.. గుజరాత్, మధ్యప్రదేశ్‌లో 8 మందిని అరెస్ట్ చేసింది. గుజరాత్ ఏటీఎస్ అధికారులు గురువారం గుజరాత్‌లోని బనస్కాంత, పటాన్, నవ్‌సారితో పాటు పొరుగు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని దేవాస్ ప్రాంతంలో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఈ 8 మందిని అదుపులోకి తీసుకున్నారు.

మిగతా 2లో...



## అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

యాత్రలో పాల్గొనడం గొప్ప అనుభూతిగా వెల్లడి

యాత్రలో జాగ్రత్తలు పాటించాలంటూ ఎక్స్ వేదికగా పిలుపు

**న్యూఢిల్లీ,జూలై 3ప్రజా సీమ :**

అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ఎక్స్ వేదికగా పంచుకుంటూ మోదీ పలు కీలక విషయాలను ప్రస్తావించారు.'

మిగతా 2లో...



## పిల్లల ప్రాణాలతో చెలగాటం...

- విద్యార్థుల ప్రాణాలతోచెలగాటం.. ప్రైవేట్ పాఠశాలల నిర్లక్ష్యం!
- భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని ప్రైవేట్ పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి.
- స్కూల్ బస్సులు లేకుండనే ప్రవేట్ పాఠశాలలు నడుపుతున్న దుస్థితి
- ప్రవేట్ బడులకు వెళ్లాంటే ఆటోలే గతి ఆటోలో ప్రయాణం ఆడ పిల్లలకు భద్రత ఎక్కడ...?
- పాఠశాలలకు వెళ్లే పిల్లలను ఆటోల్లో పరిమితికి మించి కుక్కడం దారుణం
- నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల పిల్లలు ప్రాణాలు ప్రమాదంలో..
- ఆటోల్లో పరిమితి దాటితే చర్యలు ఎక్కడ ! చోద్యం చూస్తున్న రవాణా శాఖ అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా చిన్న ఆటోల్లో 10 నుండి 15 మంది పిల్లలను తరలింపు
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కాస్తా చొరవ చూపండి

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

పాఠశాలలకు వెళ్లే పిల్లలను ఆటోల్లో పరిమితికి మించి కుక్కడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల వారి ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా చిన్న ఆటోల్లో 10 నుండి 15 మంది పిల్లలను తరలించడం తీవ్ర ఆందోళనకరం.

**ఆటోల్లో పిల్లల భద్రత పై ఆందోళన**

ఆటో డ్రైవర్లు ఎక్కువ లాభాల కోసం పరిమితికి మించిన పిల్లలను ఎక్కిస్తున్నారు. దీనివల్ల పిల్లలు ఆటోల్లో సరిగ్గా కూర్చోలేక కింద పడిపోయే ప్రమాదం ఉంది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ వేగంగా నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి కారణాల వల్ల చిన్నారుల ప్రాణాలు గాల్లో కలిసే పరిస్థితులు చాలా ఉన్నాయి.

మిగతా 2లో...



## పాకిస్థాన్‌లో లోయలో పడ్డ బస్సు

40మంది ప్రయాణికుల దుర్మరణం

**ఇస్లామాబాద్,జూలై 3ప్రజా సీమ :**

పరిమితికిమించి పయాణికులతో వెళ్తున్న ఓ బస్సు.. లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 40 మంది ప్రయా ణికులు మరణించారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రంలో షెరానీ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న షెరానీ జిల్లా ఉన్నతాధికారులు, వైద్యులు, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స కోసం ఝోబ్‌లోని ట్రామా సెంటర్‌కు తరలించారు.

మిగతా 2లో...

## భావ ప్రకటన స్వేఛ అంటే బూతుల ప్రచారమా?

సోషల్ మీడియాలో పవన్‌పై విమర్శలు తగవు

మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్



**విజయవాడ,జూలై3ప్రజా సీమ :**

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు, వ్యక్తిగత దూషణలు, తప్పుడు ప్రచారాలపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా స్పందించారు. భావప్రకటన స్వేచ్ఛ అంటే బూతుల లైసెన్స్ కాదని హెచ్చరించారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని కొందరు సోషల్ మీడియాలో కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో...

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం.. ప్రైవేట్ పాఠశాలల నిర్లక్ష్యం!

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికి చూస్తూనే ఉన్నాం. ఆటోలు లారీలు, ట్రక్కులను ఢీకొట్టడం వల్ల పిల్లలు రోడ్డు పైకి గాల్లోకి విసిరివేయబడిన ఘటనలు ఎన్నో చోటు చేసుకున్నాయి. తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడ చాలా ఉన్నాయి. ఆటోలో సీటింగ్ కెపాసిటీకి మించి పిల్లలు ఉంటే వెంటనే డ్రైవర్‌ను ప్రశ్నించాలి. ఆటో డ్రైవర్ లైసెన్స్, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ మరియు పోలీసు వెరిఫికేషన్ పూర్తయ్యాయో లేదో తనిఖీ చేయాలి. స్కూల్ బస్సులు అందుబాటులో ఉంటే వాటికే ప్రాధాన్యత ఇవ్వడం సురక్షితంగా ఉంటుంది.

### ఆటోల్లో పరిమితికి మించితే ప్రమాదమే

నెల్లూరు జిల్లాలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వేలాది మంది స్కూల్ బస్సులు, ఆటోల్లో రాకపోకలు సాగించడం సాధారణమే. కానీ కొందరు ఆటో డ్రైవర్లు పరిమితికి మించి బాలబాలికలను పాఠశాలలకు తీసుకువెళ్తుంటారు. ఇరుకిరుకు ప్రయాణం విద్యార్థులను త్వరగా అలసిపోయేలా చేస్తోంది. ఈ నేపథ్యంలో బడి పిల్లల రవాణా విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

### పిల్లల పట్ల తల్లితండ్రులు జాగ్రత్తలు పాటించాలి

పిల్లలను తరలించే ఆటోలకు తప్పనిసరిగా పాఠశాల ఆటో అనే బోర్డు ఉండాలి. పరిమితికి మించి పిల్లలను ఆటోల్లో ఎక్కించకూడదు. తక్కువ డబ్బులు తీసుకుంటున్నాడని ఎక్కువ మందిని తరలిస్తామంటే అటువంటి చర్యలను ప్రోత్సహించకూడదు. బస్సు, ఆటో డ్రైవర్‌కు లైసెన్సు, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు ఉన్నాయా..? లేవా..? అనేది ఒకటికి రెండుసార్లు చూసుకోవాలి. డ్రైవర్ చిరునామా, కుటుంబ నేపథ్యం, గతంలో ఎక్కడైనా ప్రమాదాలు చేసిన ఉదంతాలు ఉన్నాయేమో క్షుణ్ణంగా విచారణ చేయాలి. మద్యం, ధూమపానం వంటి అలవాట్లు ఉండేవారిని వీలైనంత మేర దూరంగా పెట్టాలి. ఆటో కండిషన్ బాగున్నా పిల్లలను క్రమపద్ధతిలో కూర్చోబెడుతున్నారో లేదో నిశితంగా పరిశీలించాలి. ఆటోలో పిల్లలు ఊగులాడకుండా..గెంతులాడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తప్పనిసరిగా డ్రైవర్‌దే. ఇందుకోసం పక్కన గ్రిల్స్ ను ఏర్పాటు చేయించాలి. పిల్లలను డ్రైవర్ పక్క సీటులో ఎట్టి పరిస్థితుల్లోనూ కూర్చోబెట్టుకోకూడదు. ఏ కారణం చేతనైనా ఆటో డ్రైవర్ స్థానంలో కొత్త చోదకుడు వస్తే అతడి వ్యక్తిగత వివరాలు, అలవాట్లు ముందే తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఆటో డ్రైవర్ అడ్రస్ , ఐడీ కార్డు స్కూళ్లో తప్పనిసరిగా ఉండేలా ప్రధానోపాధ్యాయుడు ఆదేశాలు ఇవ్వాలి. పాఠశాల యాజమాన్యాలు నెలకొకసారి ఆటో, బస్సు డ్రైవర్లతో మీటింగ్ లు నిర్వహించి ట్రాఫిక్ రూల్స్ తెలియజేయాలి. కొందరు డ్రైవర్లు ఆడపిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఘటనలు చూస్తుంటాం. అలాంటప్పుడు డ్రైవర్ల గురించి తల్లిదండ్రులు మాటల సందర్భంలో పిల్లలను అడిగి స్వేచ్ఛగా తెలుసుకోవాలి. ఆటోలకు రెండువైపులా ఇష్టానుసారంగా పిల్లల పుస్తకాల బ్యాగులు తగిలించకూడదు. ఒక్కోసారి ఇరుకు వీధుల్లో ఆటో వెళ్లని క్రమంలో డ్రైవరే జాగ్రత్తగా పిల్లలను చేయిపట్టుకుని రోడ్డు దాటించాల్సిన బాధ్యత ఉంటుంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బస్సు ఎక్కించే సమయంలో ట్రాఫిక్ ను గమనిస్తూ.. పరిమితికి మించి విద్యార్థులు ప్రయాణం చేస్తుంటే వెంటనే యాజమాన్యాన్ని నిలదీయాలి. స్థానిక పోలీసు, రవాణా శాఖ యంత్రాంగం నిరంతర తనిఖీలు చేపడుతూ.. నిబంధనలు ఉల్లంఘించే విద్యా సంస్థల పై భారీ జరిమానాలతో వాహనాలను సీజ్ చేయాలి. క్రిమినల్ కేసులు నమోదు చేసినప్పుడే చిన్నారుల ప్రయాణం పట్ల యాజమాన్యాలు మరింత బాధ్యతగా మెలుగుతాయి.

### రవాణాశాఖ కేసులు నమోదు చేయాలి



స్కూళ్లు పునఃప్రారంభమైన నేపథ్యంలో నెల్లూరు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో అధికారులు విద్యా సంస్థల వాహనాలు తనిఖీలు చేపట్టాలి. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాల పై రవాణా శాఖ వెంటనే కేసులు నమోదు చేయాలి. ప్రవేట్ స్కూల్ బస్సులను తనిఖీలు చేసిన ఆర్టీఏ అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన బస్సుల పై కేసు నమోదు చేయాలి. ఫిట్‌నెస్ లేని స్కూళ్ల వాహనాలను సీజ్ చేయాలి అప్పుడే విద్యార్థులకు భరోసా ఉంటుంది.

### ఆటోల్లో పరిమితి దాటితే చర్యలు!ఎక్కడ..?

పాఠశాల ఆటోలు మరియు రవాణా వాహనాలు ఖచ్చితంగా నిబంధనలకు లోబడి నడపాలి ముఖ్యంగా పాఠశాల ఆటోల్లో గరిష్టంగా ఆరుగురు పిల్లలను మాత్రమే తీసుకెళ్లాలని అంతకంటే ఎక్కువ మందిని ఎక్కించుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్టీవో, పోలీసులు హెచ్చరించాలి స్కూల్ ఆవరణలోనే వాహనాల నిలుపుదల పాఠశాలల ప్రారంభం మరియు ముగింపు సమయాల్లో రోడ్ల పై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి. విద్యార్థులను దింపడానికి తిరిగి తీసుకెళ్లడానికి వచ్చే వాహనాల కోసం పాఠశాల ఆవరణలోనే తగిన ఏర్పాట్లు చేయాలని యాజమాన్యాలను ఆదేశాలు ఇవ్వాలి. దీనివల్ల ప్రధాన రహదారుల పై ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది.

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి స్పందించండి

నెల్లూరు జిల్లా లోని అన్నీ మండల, గ్రామాల్లో నడుపుతున్న ప్రవేట్ పాఠశాలలు, కళాశాలలకు పిల్లలను విద్యార్థులను ఆటోలు ద్వారా తీసుకోని వేళ్ళుతున్నారు. నిబంధనలు విరుద్ధంగా 10 నుండి 15 మంది పిల్లలను తీసుకోని వేగంగా ఆటోలు నడుపుతూన్నారు. ఆటోలు ఫిట్నెస్ తో ఉన్నాయా..డ్రైవర్ కు లైసెన్స్ లు ఉన్నాయా..ఆటోకి అన్నీ రికార్డులు ఉన్నాయా..అనేది పెద్ద ప్రశ్న అందువలన ప్రమాదాలు జరగక ముందే రవాణా శాఖ, స్థానిక పోలీసులు చర్యలు చేపట్టేలా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చొరవ చూపాలనీ విద్యార్థుల తల్లితండ్రులు, ప్రజలు, ప్రజా సంఘాలు వారు కోరుతున్నారు...

మొదటిపేజీ తరువాయి

## ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నారు. రైతులకు భూమికి ఉన్న సంబంధం – తల్లికి బిడ్డకు ఉన్న సంబంధం లాంటిదని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మొదటి దశలో 535 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు వస్తుందని చెప్పారు. వివిధ పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 45 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయని మంత్రి వెల్లడించారు. ఎస్.కోట నియోజకవర్గం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందనుందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో ఎర్ర బస్సు రానిచోట, ఎయిర్‌పోర్టు ఎలా వస్తుందని జగన్ అన్నారని.. ఇప్పుడు భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి గతంలో వలసలు వెళ్లేవారని.. ఇప్పుడు ఉత్తరాంధ్రకే వివిధ ప్రాంతాలవారు వలసలు వచ్చే పరిస్థితి ఉందని అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లలిత కుమారి, ఎమ్మెల్సీలు రఘురాజు, శ్రీనివాస్ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, అధికారులు హాజరయ్యారు.

మొదటిపేజీ తరువాయి

## రాయలసీమ ప్రాంతాన్ని 'ఉక్కుసీమ'గా మారుస్తా

అమరావతి,జూలై3ప్రజా సీమ :

ఆంధ్రప్రదేశ్‌ను సరికొత్త పారిశ్రామిక హబ్‌గా, ముఖ్యంగా 'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు మండలం సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మించనున్న ప్రతిష్టాత్మక జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత విజయనగరం జిల్లాలోని జిందాల్ పారిశ్రామిక పార్కును వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.రాయలసీమకు స్వర్ణయుగం ప్రారంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలోనే మొదటిసారిగా గ్రీన్ స్టీల్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. కేవలం విశాఖపట్నం మాత్రమే కాకుండా, రాయలసీమ ప్రాంతాన్ని కూడా 'ఉక్కుసీమ'గా మారుస్తామని హామీ ఇచ్చారు. గతంలో స్టీల్ ప్లాంట్ పేరుతో కొందరు ఐరన్ ఓర్‌ను దోచుకుంటూ స్మగ్లింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాంతానికి రూ.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకువచ్చామని అన్నారు. అంతేకాదు స్థానికంగా పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకే ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారాయన్నారు. ఇప్పటివరకూ అక్కడ 19 లక్షల కార్లు తయారయ్యాయని గుర్తుచేశారు. రాయలసీమకు ఎవరి వల్ల నష్టం జరిగింది, ఎవరి హయాంలో మంచి జరిగిందో ప్రజలు చరిత్రను ఒకసారి గుర్తుచేసు కోవాలని కోరారు. స్టీల్ ఎ÷–లాంట్ ఏర్పాటుతో రాయలసీమ చరిత్రలో నవశకం మొదలైంది.




మొదటిపేజీ తరువాయి

## అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

'పవిత్రమైన అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనడం ఒక గొప్ప భాగ్యం. ప్రతి సంవత్సరం మంచు లింగంని నేరుగా దర్శించుకునే ఈ అవకాశం లక్షలాది మంది శివభక్తులకు అత్యంత పవిత్రమైన, మరపురాని అనుభూతిని ఇస్తుంది. ఈ సంవత్సరం యాత్రకు సిద్ధమవుతున్న భక్తులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ యాత్ర భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఒక శాశ్వతమైన అధ్యాయమని ప్రధాని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా సనాతన సంస్కృతిని అనుసరించే లక్షలాది మంది భక్తులు ప్రతి ఏటా బాబా అమర్‌నాథ్ ఆశీస్సుల కోసం జమ్మూ కశ్మీర్‌కు వస్తుంటారని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాలు, విభిన్న భాషలు, భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ.. మహాదేవుని ఆశీస్సులు పొందాలనే ఒకే ఒక సంకల్పంతో భక్తులంతా ఇక్కడికి తరలివస్తారని, ఈ రెండు నెలల కాలంలో బాబా బర్ఫానీ పవిత్ర సన్నిధిలో భారతదేశ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని మోదీ అన్నారు. ఈ యాత్ర సజావుగా సాగడానికి అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కశ్మీర్ పోలీస్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు ఆరోగ్య కార్యకర్తలు, పరిపాలనా అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది యాత్ర సందర్భంగా భక్తులందరూ తమ జీవితంలో ఐదు ముఖ్యమైన సంకల్పాలను స్వీకరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అమర్‌నాథ్ యాత్ర మార్గంలో ఎక్కడా చెత్తాచెదారం వేయకుండా, పరిశుభ్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. వాతావరణ మార్పులు, వర్షాల నేపథ్యంలో జారే మార్గాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పరిపాలనా యంత్రాంగం ఇచ్చే ఆదేశాలను, ట్రాఫిక్ నిబంధనలను, భద్రతా సూచనలను పూర్తిగా అంకితభావంతో పాటించాలని సూచించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు, యాత్రికులు తమ ప్రయాణ ఖర్చులలో కనీసం 10 శాతం మొత్తాన్ని జమ్మూ కశ్మీర్‌లోని స్థానిక ఉత్పత్తులను కొనుగోలుకు కేటాయించాలి. ఇది అక్కడి కుటుంబాలకు, యువతకు ఉపాధినిస్తుందన్నారు. రక్షాబంధన్ పండుగతో ముగిసే ఈ యాత్ర ముగింపు సందర్భంగా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అమ్మ పేరిట ఒక మొక్క ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ఉగ్రవాదాన్ని ఎగదోయడం మానుకోండి

సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడాన్ని పాక్ విడనాడాలని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జయస్వాల్ సూచించారు.సింధు జలాల నియంత్రణకు భారత్ యత్నిస్తోందని.. పాక్‌లోకి చుక్క నీరు కూడా ప్రవహించకుండా పొరుగు దేశ ప్రధాని అడ్డుకుంటున్నారని ఇటీవల పాక్ మంత్రి ముసాదిక్ ఆరోపించారు. తమ నీటి హక్కులకు ముప్పు వాటిల్లితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మరో మంత్రి అట్టావుల్లా తరార్ మాట్లాడుతూ.. నీటి అంశం తమ దేశ జాతీయ భద్రతలో కీలక భాగమని పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందం చట్టబద్ధంగా అమల్లోనే ఉందని, దాన్నెవరూ రద్దు చేయలేరంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. ఈ క్రమంలోనే విదేశాంగ శాఖ దీటుగా స్పందించింది. అఫ్ఘనిస్థాన్ పై పాకిస్థాన్ సైనిక దాడులను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. అఫ్గాన్ సార్వభౌమత్వానికి భారత్ మద్దతు కొనసాగిస్తుందని రణధీర్ జయస్వాల్ పునరుద్ఘాటించారు. మానవతా సాయం, అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా ఆ దేశంతో సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఇటీవల వెనెజువెలాలో అనుమానాస్పద స్థితిలో భారత నావికుడు రాకేశ్ చౌహాన్ మృతిచెందిన ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. మృతదేహంలో అవయవాలు మాయం కావడం గురించి అక్కడి అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపింది.

## పాకిస్థాన్‌లో లోయలో పడ్డ బస్సు

మొదటిపేజీ తరువాయి

వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇటీవల జరిగిన అత్యంత ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇదీ కూడా ఒకటని అధికారులు తెలిపారు. సాంకేతిక లోపంతో ఓ బస్సు ఆగిపోయిందని, దీంతో అందులోని ప్రయాణికులను కూడా ఈ బస్సులోకి ఎక్కించారని అధికారులు చెప్పారు. దీంతో బస్సు ప్రయాణికులతో నిండిపోయిందన్నారు. ఈ ప్రమాదం జరిగిన బస్సు.. 36 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి బయలుదేరిందని పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభమైందని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

## గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు

నిందితులను అహ్మద్ గాజీవాలా, ఇబ్రహీం ఘుఘా, ముదస్సిర్ గాజీవాలా, జకారియా దురానీ, ముఫ్తీ ఫౌజాన్ దౌవా, మహ్మద్ అమీన్ పాలన్‌పురి, మహ్మద్ అబ్దుల్ సాఫ్దీ, బిలాల్ దురానీ ఘుఘాగా గుర్తించారు. వీరిలో ముగ్గురు సిద్ధ్‌పూర్, చిఖ్లీలోని మతపరమైన విద్యాసంస్థలతో సంబంధం ఉన్నట్లు తేలింది. నిందితులంతా జైష్–ఎ–మహ్మద్ సంస్థ తరపున యాక్టివ్‌గా పనిచేస్తూ.. గుజరాత్ వ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి పని చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అంతేకాదు.. ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతుగా రిక్రూట్‌మెంట్లు చేపట్టడానికి ఎ÷–లాన్ చేసినట్లు తేల్చారు. అధికారులు అరెస్టైన వారిపై ఉగ్రవాద నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేశారు. వారినుంచి డిజిటల్ పరికరాలు, ఇతర ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాద సంస్థతో దేశవ్యాప్త సంబంధాలపై దర్యాప్తు చేస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

## రుషికొండ ప్రాజెక్టును అభివృద్ధికి చర్యలు

అమరావతి,జూలై 3ప్రజా సీమ :

రుషికొండ భవనాల విషయంలో ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీటీడీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. హిల్‌టాప్‌లోని భవనాల నిర్వహణ, ఆపరేషన్, మార్కెటింగ్ కోసం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటెస్ట్ ను ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేసింది. లీజ్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ మోడల్‌లో రుషికొండ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి అవకాశం కల్పించనుంది. ఎంపికైన ప్రైవేట్ సంస్థ.. ఐదు భవనాల సముదాయాన్ని నిర్వహించనుంది. మొత్తం 9.8 ఎకరాల హిల్‌టాప్ ప్రాజెక్టును మోడల్‌లో ప్రభుత్వం వినియోగించనుంది. రుషికొండ దిగువ ప్రాంతంలో ఉన్న మరో 9 ఎకరాల భూమి అభివృద్ధికి కూడా అవకాశం కల్పించనుంది. హోటళ్లు, రిసార్టులు, పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఏపీటీడీసీ తెలిపింది. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యూయింగ్ ఏరియాలు, ఓపెన్ స్పేస్‌లు తప్పనిసరిగా ఉండేలా నిబంధనలు విధించింది. ప్రస్తుత భవనాలతో పాటు అదనపు అభివృద్ధికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. రెండు ఖాళీ స్థలాల్లో మొత్తం 2,400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధికి అవకాశం ఉండగా, అదనంగా సుమారు 4,800 చదరపు మీటర్ల వరకు జీప్లస్ 1 నిర్మాణాలకు అనుమతి ఇవ్వనుంది. సీఆర్‌జెడ్ నిబంధనలు, చట్టబద్ధ అనుమతుల ప్రకారమే అన్ని నిర్మాణాలు చేపట్టాలని ఏపీటీడీసీ స్పష్టం చేసింది. పెట్టుబడిదారుల ఆసక్తి, ప్రాజెక్టు వాణిజ్య సాధ్యాసాధ్యాలను ఇక్షవి ద్వారా అంచనా వేసి... అనంతరం ఆర్ఎఫ్‌పీ దశలో తుది ఎంపిక ప్రక్రియ జరగనుంది. హోటల్ చైన్లు, రిసార్ట్ డెవలపర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏపీటీడీసీ వెల్లడించింది. హాస్పిటాలిటీ రంగంలో అనుభవం ఉన్న సంస్థలకే అర్హత కల్పించనున్నట్లు తెలిపింది. మార్చి 31, 2025 నాటికి పాజిటివ్ నెట్‌వర్త్ తప్పనిసరి అని పేర్కొంది. ఇక్షవి దాఖలుకు చివరి తేదీ జులై 10 సాయంత్రం 5 గంటలుగా నిర్ణయించారు. తుది లీజ్ నిబంధనలు, ఆదాయ భాగస్వామ్యం తదితర అంశాలను ఖీఈఖ దశలో ఖరారు చేయనున్నట్లు ఏపీటీడీసీ వెల్లడించింది.

మొదటిపేజీ తరువాయి

## భావ ప్రకటన స్వేఛ అంటే బూతుల ప్రచారమా?


పవన్ కల్యాణ్‌ను రాజకీయంగా బలహీనపరిస్తే కూటమి ప్రభుత్వాన్ని దెబ్బతీయవచ్చన్న వ్యూహంతో వైసీపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. కేవలం వ్యూస్ పెంచుకోవడం, బ్లాక్‌మెయిలింగ్ కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేరును ఉపయోగించడం సరికాదని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రశ్నించే హక్కుంది.. కానీ హద్దులు దాటే హక్కు లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాపై నియంత్రణ అవసరమని అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా రుషికొండ ప్యాలెస్ అంశంపైనా మంత్రి స్పందించారు. రుషికొండ ప్యాలెస్‌ను పర్యాటకాభివృద్ధి, ప్రజల సందర్శన కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ను ఆహ్వానించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా పర్యాటక శాఖకు ఏటా సుమారు రూ.7 కోట్ల నష్టం వాటిల్లిందని, ఇకపై పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

## అవినీతి, స్కామ్‌లకు చంద్రబాబు బ్లూప్రింట్

అమరావతి పూర్తి చేయాలనే ఉద్దేశం చంద్రబాబుకు లేదు. వైఎస్ జగన్ అడిగిన ప్రశ్నలకు టీడీపీ నేతలు ఎక్కడైనా సమాధానం ఇస్తున్నారా? అంటూ సజ్జల ప్రశ్నించారు.'మావిగన్‌లో తక్షణ అభివృద్ధికి అవకాశం ఉంది. అమరావతి అప్పుల భారాన్ని రాష్ట్రం మోయలేదు. రైతులు ఇచ్చిన భూముల్లో లే అవుట్‌లు కూడా అభివృద్ధి చేయడం లేదు. లే అవుట్‌లు అభివృద్ధి చేయలేకపోతే రైతుల పరిస్థితి ఏంటీ?. అమరావతి కోసం అప్పు తెచ్చిన రూ.47 వేల కోట్లతో మెడికల్ కాలేజీలు, మచిలీపట్నం పోర్టు, హంద్రీనీవా కాలువ పూర్తి చేయొచ్చు. పాఠశాలలు దేవాలయాలు మాదిరిగా ఉండాలి. ఇప్పుడు ఎలా ఉన్నాయి?. ఛత్తీస్‌గఢ్ నయా రాయ్‌పూర్‌లో ఎవరుంటున్నారు?. చదరపు అడుగుకు రూ. 20 వేల ఖర్చు ఏంటీ? ఎక్కడైనా ఉందా?. ప్రశ్నిస్తే గొంతు నొక్కుతున్నారు.. భయపెడుతున్నారు' అని సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మావిగన్ అనగానే చంద్రబాబు ఉలిక్కిపడుతున్నారు. అమరావతికి, మావిగన్‌కు మధ్య తేడా ఏంటో వైఎస్ జగన్ పలుమార్లు చెప్పారు. దాని గురించే మరోసారి వైఎస్ జగన్ స్పష్టత ఇచ్చారు. చంద్రబాబు చెప్తున్న అమరావతి అసాధ్యమైనదని, దాంట్లో 10 శాతంతో మావిగన్ అవుతుందని చెప్పారు. వ

ప్రజాసీమ








(ఎడిటర్ ఛాయిస్)

# సూరీడూ,, వేలయిందిగా



ఎడిటర్(ప్రజా సీమ)

సూరీడూ వేలయిందిరా అనే డైలాగ్ గుర్తుంది కాదా, సేమ్ అలాంటి డైలాగే ఇప్పుడు కడప జిల్లా బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం కార్యకర్తలు చెప్తున్నారు. ఎందుకంటే ఒకప్పటి బద్వేలు టిడిపికి కంచుకోట. రాను రాను కోటకు పునాదులు కూడా లేకుండా తయారైంది. ఆఖరకు మనం ఎలాగో గెలవలేం అంటూ ఏమాత్రం పట్టు లేనీ బిజెపికి బద్వేలు సీటు రెండుసార్లు కేటాయించడం చూస్తుంటే ఇక్కడ టిడిపినీ వెంటిలేటర్ పై నుండి గెలుపు బాటకు తీసుకువచ్చేందుకు ఎక్కుతుందనేది సూర్యనారాయణ రెడ్డికి స్పష్టంగా తెలియడంతో, అరవడం కంటే ఆదరిస్తూ రాజకీయం చేసే ఈయన ఎదురయ్యే సవాళ్లను ఎలా ముందుకు తీసుకువెళ్తారా అనేది ఆసక్తికరంగా మారింది.

## అటు విపక్షం,ఇటు స్వపక్షం,,

బద్వేల్ నియోజకవర్గ టిడిపి బాధ్యతలను అందుకునేందుకు సిద్ధమవుతున్న మంచూరు సూర్యనారాయణ రెడ్డికి అధిష్టానం పెద్ద కసరత్తే చేస్తుంది. ఆ కసరత్తులో భాగంగా కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి టిడిపి గెలుపు బాధ్యతలతో పాటు, టిడిపికి బద్వేల్ లో ఉన్న పరిస్థితిని వైద్యం చేసే అవకాశం కూడా అధిష్టానం కల్పిస్తుంది. అయితే ప్రస్తుతం డిసిసిబి చైర్మన్ గా నియోజకవర్గంలో అన్ని మండలాలలోనూ విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను, పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయనకు పూర్తి బాధ్యతలు అప్పగించిన తర్వాత ఎదురయ్యే సవాళ్లు మాత్రం చాలానే ఉన్నాయి. అయితే బద్వేలు నియోజకవర్గంలో చాలాకాలం నుండి సీనియర్ నాయకులుగా ఉండడం, బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల పరిస్థితి, టిడిపి నాయకులు వారి వ్యవహారాలు అన్ని స్పష్టంగా తెలిసి ఉండడం, ఎవరికి ఏ చికిత్స ఇస్తే టిడిపి ఇక్కడ గెలుపు గుర్రం ఎదురయ్యే సవాళ్లు ముందుగా ఇల్లు చక్కబెట్టుకోవడమే. ఎందుకంటే దాదాపు 30 ఏళ్లుగా ఇక్కడ రాజకీయం చేసిన వీరారెడ్డి కుటుంబం కు నియోజకవర్గంలో మంచి క్యాడర్ ఉంది. అనేకమార్లు టిడిపి ఇక్కడ ఓటమి చెందినా సొంత క్యాడర్ వారికి అలాగే ఉంది. అయితే ప్రస్తుతం ఇక్కడ టిడిపి కి గెలుపుతో పాటు, పోటీ చేసే అవకాశం రావాలంటే మాత్రం ఖచ్చితంగా ఇంట గెలవాల్సిందే. ఈ విషయంలో మంచూరు సూర్యనారాయణ రెడ్డి సక్సెస్ అయితే మాత్రం అధిష్టానం ఆశీస్సులతో బద్వేల్ లో తిరిగి టిడిపి జెండా ఎగరవేసే అవకాశాలు ఉంటాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఇక విపక్షం అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఒకప్పటి టిడిపి కంచుకోట ను తమ కంచుకోటగా మార్చి వరుసగా గెలుస్తూ బద్వేల్ అంటే వైసీపీకి అడ్డా గా మార్చుకొని ఉన్న పరిస్థితుల్లో చాలా బలంగా ఉన్న వైసీపీని మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఎదుర్కోవలసి వస్తుంది. ఎవరు అవునన్నా కాదన్నా ప్రస్తుతం టిడిపి అధికారంలో ఉండడం ఆయనకు కలిసొచ్చే అంశం అయినా ప్రతిపక్షం పార్టీ బలంగా ఉండడం, స్వపక్షంలో విపక్షంగా గ్రూపు తయారైతే సూర్యనారాయణ రెడ్డి ముందు చాలా పెద్ద బాధ్యతే ఉండే అవకాశం ఉంది. మరి ఇంట గెలిచి, రచ్చ గెలిచేందుకు మంజూరు చేసే మాయ ఏంటో అని బద్వేలు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

-

**బద్వేలు టీడీపీ గెలుపుకు రోడ్ మ్యాప్ బాధ్యత మంచూరు దే,,,**

**-అటు విపక్షం,ఇటు స్వపక్షం కత్తి మీద సాము,,,**

**-ఈ సారైనా బద్వేలు బరిలో టిడిపి ఉండేలా చేయగలరా?**

**-అధిష్టానం నమ్మకం నిలబెట్టుకుంటారా?**

**-కేడర్ లో జోష్ పెరిగేనా**

**-బద్వేలు టీడీపీ లో మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముందు భారీ సవాళ్లు,,**

## సూర్యనారాయణ రెడ్డి కి సంపూర్ణ మద్దతు,,

డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి అధిష్టానం నుండి సంపూర్ణ మద్దతు లభిస్తుంది. అలాగే కడప జిల్లాలోని ప్రముఖ నాయకులు కూడా ఆయనకు అండదండలు అందిస్తుండడం తో టిడిపి బాధ్యతలు ఆయనకు ఇచ్చిన తర్వాత ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు సూర్యనారాయణ రెడ్డికి భారీ మద్దతు ఉండడంతో అడుగు వెయ్యక ముందే తగిన ప్రణాళికలను స్పష్టంగా సిద్ధం చేసుకుని బద్వేల్ లో వైసీపీని ఢీకొట్టడానికి సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

## పనితీరుతోనే సమాధానం,,,



పారిశ్రామికవేత్తగా బద్వేలుకు సుపరిచితుడైన సూర్యనారాయణ రెడ్డి రాజకీయాలలో వేగంగా ఎదిగారు అనే మాటలు వినిపిస్తున్నాయి. ఒకరిని నొప్పించక, ఒప్పించి పనిచేసే తత్వం ఉండడం, కార్యకర్తలు ప్రజల విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా సర్వత్రా ఉండడం, అభివృద్ధి పనులపై దృష్టి సారించడం, అందరి నాయకులతో మంచి పరిచయాలు ఉండడం, ఆర్థికంగా బలవంతుడు కావడం, అనేకమార్లు బద్వేలు నియోజకవర్గంలో టిడిపి ఓటమి చెంది ఉండడం, అర్జెంటుగా ఈ నియోజకవర్గంలో టిడిపికి చికిత్స చేయాల్సిన అవసరం ఉండడం తో సూర్య నారాయణ రెడ్డికి బలమైన బాధ్యతలతో పాటు పెద్ద టాస్కే అధిష్టానం ఆయన ముందు ఉంచింది. అయితే వ్యాపారాలలో కానీ రాజకీయాలలో కానీ ప్రతి సమస్యను, ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించే అలవాటు ఉన్న సూర్యనారాయణ రెడ్డి కి ముందున్న సవాళ్లు పెద్దవి అయినా ఆయన వ్యవహరించే తీరుతో అన్ని అధికమించి బద్వేలలో టిడిపి జెండా రెపరెపలాడించేలా ముందుండి నడిపించగలరననే మాటలు వినిపిస్తున్నాయి. మొత్తానికి ఎన్నో ఏళ్లుగా గెలుపు కోసం మొఖం వాచి ఉన్న తెలుగు తమ్ముళ్లు సూరీడు వేలయిందిగా అని మాట్లాడుకుంటున్నారు.





# ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో పోలీసుల ముమ్మర తనిఖీలు

మదనపల్లె (ప్రజా సీమ) :

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు జిల్లావ్యాప్తంగా రాత్రివేళల్లో ముమ్మర తనిఖీలు చేపట్టారు.రాత్రి విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది,నైట్ బీట్ బృందాల పనితీరును పోలీసు అధికారులు స్వయంగా తనిఖీ చేస్తూ అప్రమత్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో అనవసరంగా అనుమానాస్పదంగా తిరిగే వారిని అత్యాధునిక ఫింగర్ ప్రింట్ పరి కరాలతో క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.డ్రైవర్లు నిద్రమత్తు వల్ల ప్రమాదాల బారిన పడకుండా, వాహనాలు నిలిపి ముఖం కడుక్కునేలా చేసి సురక్షితంగా పంపుతున్నారు. ప్రధాన కూడళ్లలో విస్తృతంగా తనిఖీలు చేస్తూ భద్రతను కట్టుదిట్టం చేశారు.ఈ ఆకస్మిక తనిఖీలు జిల్లావ్యాప్తంగా ప్రతిరోజూ నిరంతరాయంగా కొనసాగుతాయని పోలీస్ యంత్రాంగం తెలిపింది.



# తిరుమల శ్రీవారి సన్నిధిలో ఘనంగా నాదెండ్ల బ్రహ్మం చౌదరి వివాహ వేడుక

- హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు

మదనపల్లె (ప్రజా సీమ) :

తిరుమలలోని శృంగేరి శారదా పీఠంలో గురువారం రాత్రి ఏపీ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి,శ్వేతా గౌతమి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహానికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పెద్దలు,ఎమ్మెల్యేలు మరియు తోటి నాయకులతో కలిసి ఈ వేడుకలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.బ్రహ్మం చౌదరి కమ్మ కార్పొరేషన్ ఛైర్మనుగా సమర్ధవంతంగా నిర్వహించడమే కాకుండా,తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.వారి దాంపత్య జీవితం అన్యోన్యంగా,సుఖసంతోషాలతో సాగిపోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమా,పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ అజయ్ సజ్జ,స్టేట్ టీడీపీ నాయకులు సునీల్ తదితరులు హాజరు కావడంతో సందడి వాతావరణం నెలకొంది.





# మల్లయ్యకొండ మైనింగ్ అంశంలో టీడీపీ,వైసీపీ పార్టీలు డ్రామాలు

- రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మభ్యపెడుతున్న ఇరుపార్టీలు - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆగ్రహం

- సీపిఐ కార్యదర్శి కె.మురళితో కలిసి మల్లయ్యకొండ సందర్శన





మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన తంబళ్లపల్లె నియోజకవర్గం,మల్లయ్యకొం డలో అపారమైన ఖనిజ సంపద దాగి వుందనేది జగమెరిగిన సత్యం.ఖనిజ సంపద దోచుకోవడానికి గత వైసీపీ ప్రభుత్వ హయంలో టెండర్లు పిలిస్తే పోరాటం చేసిన టీడీపీ,ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ టెండర్లు పిలవడం ప్రారంభించారు.ఈ దశలో ప్రజా వ్యతిరేకత వ్యక్తం కావడంతో రాజకీయ లబ్ధి కోసం ఇరుపార్టీలు పోటాపోటీగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, గిరిప్రదక్షణలు,పత్రికా సమావేశాలు పెట్టడం విడ్డూరంగా వుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు గుప్పించారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్యకొండ మైనింగ్ ప్రాంతాన్ని సందరర్శించి,స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మాటమీద నిలవని వైసీపీ,టీడీపీ వైఖరిపై విమర్శలు గుప్పించారు. ఇనుము కొండ,సాదు కొండలలో ఉన్న ఖనిజాలను దోచుకోవడానికి మైనింగ్ టెండర్లను పిలిచింది మీరంటే మీరని ఒకరిపై మరోకరు ఆరోపణలు చేసుకోవడం, అంతి మంగా రాజకీయ లబ్ధి కోసమేనన్నారు.స్థానిక ప్రజలు, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలాంటి చర్యలు,నైతిక విలువలకు తిలోదకాలు ఇవ్వడమేనన్నారు. ఒకపక్క వైసీపీ నాయకులు మైనింగును అడ్డుకుంటామని తంబళ్లపల్లె నియో జకవర్గంలోని పలు గ్రామాలలో తిరుగుతున్నారు.ఇంకోవైపు టిడిపి నాయకులు ప్రెస్ మీట్లు ఏర్పాటు చేసి ప్రజల,భక్తుల మనోభావాలకు సెంటి మెంట్లకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నారన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు మైనింగ్ ను అడ్డుకుంటుంటే కొండల్లోకి వెళ్లి మైనింగ్ చేస్తున్నది ఎవరని ప్రశ్నిం చారు.గత వైసీపీ ప్రభుత్వంలో 2024 జనవరిలో ఆర్కే ఎర్త్ రిసోర్స్ సంస్థకు ఇనుము కొండ మైనింగ్ టెండర్ కేటాయించారని పత్రికలలో వచ్చిందని, అదేవిధంగా ప్రస్తుత టిడిపి ప్రభుత్వంలో ఏప్రిల్ 23,2026 తేదీన మైనింగ్ లీజుకి ఇవ్వడానికి ఈ యాక్షన్ ఉత్తర్వులను ఇవ్వడం జరిగిందని వివరించారు.ఇరువురు మైనింగ్ కోసం తాపత్రయం చూపడం వెనుక దోచుకోవడమేనన్నారు.భక్తులు,స్థానిక ప్రజలు,పర్యావరణ వేత్తలు మైనింగ్ కు వ్యతిరేకంగా గళం విప్పితే అధికార, ప్రతిపక్షాలు ఒకరి మీద ఒకరు నిందలు చేసుకోవడం ప్రజలు గమనిస్తున్నా రని గుర్తు చేశారు.విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల కాలంలో మల్లయ్య కొండపై శ్రీమల్లికార్జున స్వామి దేవాలయం అభివృద్ధి చెందిందన్నారు.దాదాపు 7 వేల హెక్టార్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో పర్యావరణవేత్తలు అభ్యంత రాలు ఉన్నప్పటికీ మైనింగ్ కు పూనుకోవడం తగదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం,వైసీపీ శాశ్వతంగా మల్లయ్య కొండలో మైనింగ్ స్వస్తి పలకాలని లేనిపక్షంలో ప్రజా వ్యతిరేకతలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి పి.ముబారక్ ఖాన్,నాగరాజు,అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బి.శరత్ కుమార్ రెడ్డి,నిమ్మనపల్లి మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షులు ఆర్.నాగరాజ, మదనపల్లి టౌన్ మాజీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీలు పాల్గొన్నారు.

# ఈఏపీసెట్ లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సువర్ణావకాశం

- మిట్స్ యూనివర్సిటీలో బీటెక్ కోర్సులకు ప్రవేశాలు ప్రారంభం- ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి

మదనపల్లె (ప్రజా సీమ) :



మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో 2026-27 విద్యా సంవత్సరానికి (ఈఏపీసెట్) ద్వారా బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఈఏపీసెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక ఫీజు రాయితీలు అందిస్తున్నామని,వారి ర్యాంకుకు అనుగుణంగా తక్కువ ఫీజుతో నాణ్యమైన సాంకేతిక విద్యను అభ్యసించే సువర్ణ అవకాశాన్ని మిట్స్ కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ విద్యా సంవత్సరానికి యూనివర్సిటీలో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సివిల్ ఇంజినీరింగ్,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్,మెకానికల్ ఇంజినీరింగ్, బయోఇన్ఫర్మాటిక్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ),కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్),ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ),కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్),కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్),కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ)లు ఉన్నాయని ఆయన అన్నారు.ప్రపంచ స్థాయి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఆధునిక పాఠ్య ప్రణాళిక,అత్యాధునిక ప్రయోగశాలలు,అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం,పరిశ్రమలతో భాగస్వామ్యాలు,ఇంటర్న్‌షిప్ అవకాశాలు,పరిశోధనకు ప్రాధాన్యత మరియు అత్యుత్తమ ప్లేస్‌మెంట్ సదుపాయాలతో మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తోందని డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి తెలిపారు.ఈఏపీసెట్ అర్హత సాధించిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులు యూనివర్సిటీని నేరుగా సందర్శించి కోర్సులు,ఫీజు రాయితీలు మరియు ప్రవేశాల వివరాలను తెలుసుకొని వెంటనే అడ్మిషన్లు పొందాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ప్రో ఛాన్సలర్ నాదెళ్ల ద్వారకానాథ్,వైస్ ఛాన్సలర్ (ఇన్‌చార్జ్) డాక్టర్ సి.యువరాజ్,రిజిస్ట్రార్ (ఇన్‌చార్జ్) డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# బీకే పల్లిలో ప్రభుత్వ భూముల దురాక్రమణలపై చర్యలు తీసుకోవాలి

- బహుజన యువసేన నాయకుల డిమాండ్

- తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు

?మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లి మండలం,బీకే పల్లి గ్రామం,సర్వే నెంబర్ 443లోని విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించి,అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారని బహుజన యువసేన (బీవైఎస్) అధ్యక్షులు పునీత్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.?తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఆయన తరపున సీనియర్ అధికారి డీటీ నారాయణస్వామికి శుక్రవారం బహుజన యువసేన ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది.?ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ బీకే పల్లిలోని సర్వే నెంబర్ 553లో ఉన్న జగనన్న కాలనీకి ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 443 ప్రభుత్వ భూమిని కొందరు స్వార్థపరులు ఆక్రమిస్తున్నారని తెలిపారు.అక్కడ రాళ్లు వేసి సరిహద్దులు ఏర్పాటు చేయడమే కాకుండా తప్పుడు పత్రాలతో అమాయక ప్రజలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు.దీనికి సంబంధించిన జియో-ట్యాగ్డ్ ఫోటోలను మరియు ఆధారాలను అధికారులకు అందజేశారు.?రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి,క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ఆక్రమణదారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ భూమిని కాపాడి అమాయకులు మోసపోకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు పాల్గొన్నారు.



# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ వేగవంతంపై సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి సమీక్ష

- వైకాపా తరపున జింకా వెంకటా చలపతి,వివిఎస్ రెడ్డి హాజరు

మదనపల్లె (ప్రజా సీమ) :



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయడంపై మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శు క్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి మాట్లాడుతూ శని,ఆదివారాలలో మదనపల్లె నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాలు నింపించడం,పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం చేపడతామని తెలిపారు.అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించడమే ఈ ప్రత్యేక కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను గడువులోగా విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు,బూత్ స్థాయి ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థలు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు.ప్రజలకు అవగాహన కల్పించి,అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫారాలు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు జింకా చలపతి,వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా,ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పారదర్శకంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను నిర్వహించాలని,ప్రజలకు అవసరమైన సహకారం అందించేందుకు పార్టీ తరపున పూర్తిస్థాయిలో సహకరిస్తామని,క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న సమస్యలను గురించి సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం డిజిటైజేషన్ 60 శాతం చేయాల్సి ఉన్నందున స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గడువును జూలై 31 వరకు పొడిగించాలని వి.ఎస్ రెడ్డి మరియు జింకా చలపతి కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్.నవాజ్ ఆలీ ఖాన్ కూడా పాల్గొన్నారు.


ప్రజాసీమ

# మల్లయ్యకొండ మైనింగ్ అంశంలో టీడీపీ,వైసీపీ పార్టీలు డ్రామాలు

- రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మభ్యపెడుతున్న ఇరుపార్టీలు - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆగ్రహం

- సీపీఐ కార్యదర్శి కె.మురళితో కలిసి మల్లయ్యకొండ సందర్శన





**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన తంబళ్లపల్లె నియోజకవర్గం,మల్లయ్యకొం డలో అపారమైన ఖనిజ సంపద దాగి వుందనేది జగమెరిగిన సత్యం.ఖనిజ సంపద దోచుకోవడానికి గత వైసీపీ ప్రభుత్వ హయంలో టెండర్లు పిలిస్తే పోరాటం చేసిన టీడీపీ,ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ టెండర్లు పిలవడం ప్రారంభించారు.ఈ దశలో ప్రజా వ్యతిరేకత వ్యక్తం కావడంతో రాజకీయ లబ్ధి కోసం ఇరుపార్టీలు పోటాపోటీగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, గిరిప్రదక్షణలు,పత్రికా సమావేశాలు పెట్టడం విడ్డూరంగా వుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు గుప్పించారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్యకొండ మైనింగ్ ప్రాంతాన్ని సందరర్శించి,స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మాటమీద నిలవని వైసీపీ,టీడీపీ వైఖరిపై విమర్శలు గుప్పించారు. ఇనుము కొండ,సాదు కొండలలో ఉన్న ఖనిజాలను దోచుకోవడానికి మైనింగ్ టెండర్లను పిలిచింది మీరంటే మీరని ఒకరిపై మరోకరు ఆరోపణలు చేసుకోవడం, అంతిమంగా రాజకీయ లబ్ధి కోసమేనన్నారు.స్థానిక ప్రజలు, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలాంటి చర్యలు,నైతిక విలువలకు తిలోదకాలు ఇవ్వడమేనన్నారు. ఒకపక్క వైసీపీ నాయకులు మైనింగును అడ్డుకుంటామని తంబళ్లపల్లె నియో జకవర్గంలోని పలు గ్రామాలలో తిరుగుతున్నారు.ఇంకోవైపు టిడిపి నాయకులు ప్రెస్ మీట్లు ఏర్పాటు చేసి ప్రజల,భక్తుల మనోభావాలకు సెంటిమెంట్లకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నారన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు మైనింగ్ ను అడ్డుకుంటుంటే కొండల్లోకి వెళ్లి మైనింగ్ చేస్తున్నది ఎవరని ప్రశ్నించారు.గత వైసీపీ ప్రభుత్వంలో 2024 జనవరిలో ఆర్కే ఎర్త్ రిసోర్స్ సంస్థకు ఇనుము కొండ మైనింగ్ టెండర్ కేటాయించారని పత్రికలలో వచ్చిందని, అదేవిధంగా ప్రస్తుత టిడిపి ప్రభుత్వంలో ఏప్రిల్ 23,2026 తేదీన మైనింగ్ లీజుకి ఇవ్వడానికి ఈ యాక్షన్ ఉత్తర్వులను ఇవ్వడం జరిగిందని వివరించారు.ఇరువురు మైనింగ్ కోసం తాపత్రయం చూపడం వెనుక దోచుకోవడమేనన్నారు.భక్తులు,స్థానిక ప్రజలు,పర్యావరణ వేత్తలు మైనింగ్ కు వ్యతిరేకంగా గళం విప్పితే అధికార, ప్రతిపక్షాలు ఒకరి మీద ఒకరు నిందలు చేసుకోవడం ప్రజలు గమనిస్తున్నా రని గుర్తు చేశారు.విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల కాలంలో మల్లయ్య కొండపై శ్రీమల్లికార్జున స్వామి దేవాలయం అభివృద్ధి చెందిందన్నారు.దాదాపు 7 వేల హెక్టార్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో పర్యావరణవేత్తలు అభ్యంత రాలు ఉన్నప్పటికీ మైనింగ్ కు పూనుకోవడం తగదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం,వైసీపీ శాశ్వతంగా మల్లయ్య కొండలో మైనింగ్ స్వస్తి పలకాలని లేనిపక్షంలో ప్రజా వ్యతిరేకతలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి పి.ముబారక్ ఖాన్,నాగరాజు,అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బి.శరత్ కుమార్ రెడ్డి,నిమ్మనపల్లి మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షులు ఆర్.నాగరాజ, మదనపల్లి టౌన్ మాజీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకు కృషి

## ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శిగా శ్రీనివాసులు

**సిద్ధవటం ప్రజా సీమ**



పెద్దపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న సుధీర్ ఎర్రగుంట్ల మండలానికి బదిలీ అయ్యారు ఉన్నతాధికారుల ఆదేశాలతో పెద్దపల్లి పంచాయతీ ఇంచార్జ్ డెవలప్మెంట్ అధికారిగా శ్రీనివాసుల శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టక్కోలి గ్రామ సచివాలయ డెవలప్మెంట్ అధికారిగా విధులు నిర్వ హిస్తున్నా అని ఉన్నతాధికారులు ఆదేశాలతో ఇంచార్జ్ పంచాయతీ డెవలప్మెంట్ అధికారిగా బాధ్యతలు చేపట్టా అని గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని విద్యుత్ దీపాలు, త్రాగునీటి సమస్య పారిశుధ్యం వంటి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,(ప్రజా సీమ)**

కడప జిల్లా,జమ్మలమడుగు పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హెలిపాడ్ వద్దకు చేరుకొని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు,తాజా రాజకీయ పరిణామాలు గురించి చర్చించినట్లు జగన్ మోహన్ రాజు తెలియజేశారు.



# ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారానికి పీలేరులో ఏబీవీపీ ధర్నా

మౌలిక వసతులు కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్

**పీలేరు ప్రజాసీమ :**



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పీలేరు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ పీలేరు నగర కార్యదర్శి సన్నా మనోజ్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పుస్తకాలు, యూనిఫారాలను అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి విద్యా వ్యాపారాన్ని అరికట్టేందుకు విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికారులు స్పందించకపోతే రాబోయే రోజుల్లో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కార్యాలయం ఎదుట కూడా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ధర్నా సందర్భంగా ఏబీవీపీ నాయకులు తొమ్మిది ప్రధాన డిమాండ్లను విద్యాశాఖకు సమర్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ప్రాథమిక విద్యను మాతృభాషలో కొనసాగించడం, మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచడం, విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించడం, గ్రామీణ విద్యార్థులకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించడం, తెలుగు మాధ్యమానికి ప్రాధాన్యం ఇవ్వడం, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫారాల విక్రయంపై నియంత్రణ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత తప్పనిసరి చేయడం, పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో అవసరమైన సిబ్బంది, ప్రయోగశాలలు, డిజిటల్ వనరులు కల్పించాలని కోరారు.ధర్నా సమయంలో ఎంఈఓలు కార్యాలయంలో లేకపోవడంతో ఏబీవీపీ నాయకులు ఫోన్ ద్వారా వారితో మాట్లాడి సమస్యలను వివరించారు. విద్యార్థుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంఈఓలు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. అనంతరం కార్యాలయ ఇన్‌చార్జ్‌కు వినతిపత్రాన్ని అందజేసి నిరసన కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఎం. ఆదిశేషు, టి. రెడ్డి మోహన్, భరత్ కుమార్, మోహన్ నాయుడు, నితీష్, జి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పీలేరు పట్టణం, పరిసర ప్రాంతాలకు చెందిన 70 మందికి పైగా విద్యార్థులు, విద్యార్థినులు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

- కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి

- మదనపల్లెలో కేంద్ర కార్మిక సంఘాల ధర్నా

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జూన్ 8వ తేదీన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని,క్షతగాత్రులకు రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలని ఏఐటీయూసీ,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిలు సాంబశివ,రామాంజనేయులు డిమాండ్ చేశారు.కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ లో ప్రమాదం జరిగి మరణించిన కార్మికులకు మరియు గాయపడిన కార్మికులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించకుండా కాలయాపన చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో పదిమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు.గాయపడిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించక పోవడంతో కార్మికులు,ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విశాఖ స్టీల్ ప్లాంట్లను ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పడాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల హక్కు అని ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేశారు.కావున నష్టపోయిన కార్మికులకు ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు,గాయపడిన కార్మికులకు 50 లక్షలు ఇవ్వాలని కేంద్ర కార్మిక సంఘాలన్నీ డిమాండ్ చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించకోకుండా కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు.కావున తక్షణమే కార్మికులకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ డిమాండ్ చేశారు.ప్రమాదంపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరపాలని బాధ్యులను కఠినంగా శిక్షించాలని. స్టాండర్డ్ ఆపరేటర్స్ ప్రొసీజర్స్ పాటించాలని,భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు హరినాథ్ శర్మ,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,మస్తాన్,గజపతి,మురళి భాస్కర్,ఇంద్రాణి, జానకి,రాధా, నరేష్,సిఐటియు నాయకులు రామకృష్ణ,కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.




# సేవాకార్యక్రమాలలో రెడ్డి సంక్షేమ సంఘం ముందుంటుంది

- సంఘం సెక్రటరీ డాక్టర్ ఐ.అనిల్ కుమార్ రెడ్డి వెల్లడి

- ఆర్.సి.డి.ఎస్ హాస్టల్ నిర్వహణ విధానాలపై సమీక్ష

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె పట్టణం,బెంగళూరు రోడ్డు నందు గల రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో సెక్రటరీ డాక్టర్ ఐ.అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది.శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో ఆర్.సి.డి.ఎస్ వారు నిర్వ హిస్తున్న హాస్టల్ విధి విధానాలు గురించి,అభివృద్ధిపైన చర్చించారు.అలాగే ఇంజనీరింగ్ కాలేజీ ఫైనల్ ఇయర్ పూర్తయిన కూడా ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న కృష్ణారెడ్డి కుమారుడు ఫీజు బకాయిలను చెల్లించడానికి,పైచదువులకు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గుర్తించి కృష్ణారెడ్డి కుమారుడుకి ఆర్థిక సహాయం చేయడానికి అంగీకరించారు.భవిష్యత్తులో సంఘం తరపున సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడానికి తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు టి.రామ చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు వి.సాంబశివారెడ్డి,ట్రెజరర్ గిరిధర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ కె. సుధాకర్ రెడ్డి, న్యాయ సలహాదారులు శేషారెడ్డి,కో-ఆర్డినేటర్ ఎన్.సాంబశివారెడ్డి,కమిటీ సభ్యులు శేషాద్రి రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,సుబ్బారెడ్డి,రంగారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,మస్తాన్ రెడ్డి, రామలింగారెడ్డి, మాధవరెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి,సీడ్స్ రామకృష్ణారెడ్డి,భాస్కర్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,ఆర్.సి.డి.ఎస్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు పద్మప్రియా రెడ్డిలు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో పరుగులు పెడుతున్న అభివృద్ధి,సంక్షేమం

- నారా లోకేష్ పౌండేషన్ నాయకులు లతీఫ్ హర్షం

**మదనపల్లె (ప్రజా సీమ) :**



కూటమి పాలనలో ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల అందినవేళ లబ్ధి దారుల్లో ఆనందం వెల్లివిరిస్తోందని నారా లోకేష్ పౌండేషన్ నాయకులు షేక్ లతీఫ్ హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనల మేరకు సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం లతీఫ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ముఖ్యంగా ప్రతినెల 1వ తేదీ వృద్ధులు,దివ్యాంగులు,వితంతువులు,ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పెన్షన్లను అందజేస్తూ వారి జీవితాలకు అండగా నిలుస్తున్నా మన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినప్పటికీ సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనేనన్నారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యతనిస్తోందని లతీఫ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం సర్వోతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

# తిరుపతి జిల్లాలో లంచం తీసుకుంటూ పట్టుబడిన మత్స్యశాఖ అధికారి..

# కడపలో ఏసీబీ సోదాలు

**కడప, జూలై 3 (ప్రజా సీమ):**

తిరుపతి జిల్లా మత్స్యశాఖ అధికారిగా పనిచేస్తున్న నెల్లూరు రెడ్డయ్య రూ.3 లక్షల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసు నేపథ్యంలో ఆయనకు కడప నగరంలో ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ అధి కారులు శుక్రవారం మధ్యాహ్నం నుంచి నగరంలోని నాగరాజుపేటలో ఉన్న ఆయన స్వగృహంలో సోదాలు నిర్వహిస్తున్నారు. రెడ్డయ్యకు సంబంధించిన స్థిర, చరాస్తులతో పాటు కీలక పత్రాలను ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సమా చారం. గతంలో కడపలో విధులు నిర్వహించిన సమయంలో కూడా ఆయనపై పలు ఆరోపణలు, కేసులు నమోదైనట్లు తెలిసింది. ప్రస్తుతం నగరంలోని ఆయనకు సంబంధించిన ఆస్తులపై ఏసీబీ అధికారులు విస్తృతంగా తనిఖీలు కొనసాగిస్తుండగా, పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## దళవాయిపల్లి ఆదర్శ పాఠశాలలో 23 మంది నూతన విద్యార్థుల చేరిక

**పుల్లంపేట ప్రజా సీమ న్యూస్:**

పుల్లంపేట మండలంలోని దళవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి 23 మంది నూతన విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆంగ్ల మాధ్యమ బోధన, డిజిటల్ తరగతులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలపై ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించడంతో తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభించింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రవేశాలు ఇంకా కొనసాగుతున్నందున తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, మల్లికార్జున, మాధవమూర్తి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



# జనసేన పార్టీ పదవులకి దరఖాస్తుల స్వీకరణ

## - యువనాయకుడు తోట కళ్యాణ్ దరఖాస్తు సమర్పణ

**మదనపల్లె (ప్రజా సీమ) :**



మదనపల్లెకు చెందిన జనసేన పార్టీ యువ నాయకుడు తోట కళ్యాణ్ శుక్రవారం రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ ఎదుట పార్టీ పదవి కోసం తన దరఖాస్తును సమర్పించారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ అబ్జర్వర్లు అడపా సురేంద్ర,జయ భవ్య దరఖాస్తును స్వీకరించారు.అనంతరం తోట కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు,పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.పార్టీ తనపై ఉంచే బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా అడపా సురేంద్ర మాట్లాడుతూ పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో పార్టీ ఆదేశాల మేరకు వివిధ విభాగాల పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును మరో రెండు రోజులపాటు పొడిగించినట్లు వెల్లడించారు.సేవాభావం,అర్హత,పార్టీ పట్ల నిబద్ధత కలిగిన నాయకులు కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.జయ భవ్య మాట్లాడుతూ జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేసే ప్రక్రియలో భాగంగా అర్హులైన నాయకులకు అవకాశం కల్పించడమే ఈ దరఖాస్తుల స్వీకరణ ఉద్దేశ్యమని తెలిపారు.పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనే సంకల్పం ఉన్న ప్రతి కార్యకర్త ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియపై పట్టణంలో నేడు,రేపు స్పెషల్ డ్రైవ్

## - ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి - వైకాపా సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ పిలుపు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో అధికారులు వార్డుల వారీగా నేడు,రేపు అనగా (శనివారం, ఆదివారం) చేపడుతున్న ప్రత్యేక డ్రైవ్‌ను ప్రజలు సద్విని యోగం చేసుకుని తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా సరిచేసుకోవాలని మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ పిలుపునిచ్చారు.సర్ ప్రక్రియలో దరఖాస్తుల డిజిటైజేషన్ అత్యంత కీలకమని,అదే వేగవంతంగా పూర్తయితేనే అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సర్ అవగాహన కార్యక్ర మాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 28వ వార్డు పరిధిలోని ఇందిరానగర్ లో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు సర్ ప్రక్రియపై సమగ్రంగా వివరించారు. ఇందులో భాగంగా పార్టీ నాయకులు,బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు),కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు,పేరు చేర్పు,తొలగింపు,వివరాల సవరణ, మార్పులు, అభ్యంతరాలకు సంబంధించిన దరఖాస్తుల విధానాన్ని ప్రజలకు వివరించారు.ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ, ాҳ= ప్రక్రియకు మరో 11 రోజులు మాత్రమే గడువు మిగిలి ఉన్నందున అధికారులు ప్రతి వార్డులో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌ను ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తుల డిజిటైజేషన్ ఆశించిన స్థాయిలో జరగడం లేదని,దీనివల్ల అర్హులైన ఓటర్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సకాలంలో డిజిటైజ్ చేసి,ఎలాంటి సాంకేతిక లేదా పరిపాలనా జాప్యాలు లేకుండా పూర్తిచేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షుడు ఎన్.నవాజ్, నాయకులు అడ్వొకేట్ మహమ్మద్ రఫీ,యూనస్, అబ్దుల్లా,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,షాజహాన్, పి.జాఫర్ అలీ,సాధిక్, పి.ఇర్ఫాన్, మహమ్మదుల్లా, సమద్,కందుకూరి వినయ్,షఫీ,బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు),పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వం కళాశాల హెచ్.ఓ.డి పూజారి అంజప్పకు డాక్టరేట్

## - అనంతపురం జేఎన్టీయుఏ వారిచే ప్రదానం

**మదనపల్లె (ప్రజా సీమ) :**



విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ (హెచ్.ఓ.డి)గా పనిచేస్తున్న పూజారి అంజప్పకు అరుదైన గౌరవం లభించింది.జేఎన్టీయు అనంతపురం నుండి డాక్టరేట్ అందుకున్నారు.ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ నిరంతర కృషి, పట్టుదల, విద్యార్థుల పట్ల బాధ్యత, గురువుగా, విద్యాసంస్థపై నమ్మకం, భావి తరాల కోసం టెక్నాలజీ అన్వేషణ, ఆధ్యా త్మిక కోణంలో అందరికీ పూజారిగా, గుడి ఆలయ ధర్మకర్తగా, ప్రజలందరికీ అందు బాటులో సహాయకుడిగా,సమాజ అభి వృద్ధిలో పాలుపంచుకుంటూ కుటుంబ సభ్యులను మరియు అందరి విద్యార్థులను ప్రోత్సహిస్తూ సమాజానికి ఒక వన్నెతెచ్చే వ్యక్తిగా పూజారి అంజప్ప గుర్తింపు తెచ్చుకున్నారని ప్రశంసించారు.పర్ఫామెన్స్ ఇంప్రూవ్మెంట్ అండ్ మేనేజ్మెంట్ ఆఫ్ పీవి హైబ్రిడ్ డిసి మైక్రో గ్రిడ్ సిస్టం అనే అంశంపై రాబోయే తరానికి,సమాజానికి కావలసిన టెక్నాలజీపై డాక్టరేట్ అవార్డు జేఎన్టీయూ అనంతపురం యూనివర్సిటీ ప్రదానం చేయడం శుభసూచకమని,భవిష్యత్తులో ఆయన మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.విద్యారంగంలో తాను చేసిన కృషికి డాక్టరేట్ అవార్డుకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు.తనను అన్నివిధాలా సహకరిస్తున్న కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎం.ప్రభాకర్ రెడ్డి,సహచర అధ్యాపకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.డాక్టరేట్ కి ఎంపికైన పూజారి అంజప్పకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు కళాశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలియజేశారు.

# బి ఎల్ ఎ లతో కలిసి విద్యానగర్ లో సర్ కార్యక్రమంలో పాల్గొన్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి

**రైల్వే కోడూరు,(ప్రజాసీమ)**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని కే. బుడుగుంట పల్లి పంచాయతీ స్థానిక విద్యానగర్ 77 పోలింగ్ కేంద్రంకు సంబంధించి శుక్రవారం నాడు బి ఎల్ ఏ మరియు బిఎల్ఓ లతో కలిసి వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున వైసీపీ రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్ కార్యక్రమానికి సంబంధించి ఓటర్లకు ఇబ్బందులు తరచకుండా ఎన్యుమరేషన్ పత్రాలను అప్లికేషన్ పత్రాలను రాయలేని వారికి సహాయ సహకారాలు అందిస్తూ ఓటర్ల పేర్లు గల్లంతు కాకుండా దూర దృష్టితో ఆలోచించి ఓటర్లకు తనదైన శైలిలో సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి భరత్ కుమార్ రెడ్డి స్పందిస్తూ ఈ సర్ ప్రోగ్రాం నిర్వహించడం బాగా జరుగుతుందని అందులో భాగంగా కొన్ని లోటుపాట్లు ఉన్నప్పటికీ వాటిని సవరించాలని పలుమార్లు అధికారులు దృష్టికి కూడా తీసుకోవడం జరిగిందని అంతేకాకుండా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓటర్లు తమ ఓటు కి సంబంధించి ఇస్తున్నటువంటి ఎన్నిమరేషన్ పత్రాలను సరిగ్గా పరిశీలించి వాటిపై సంతకాలు చేసి సంబంధిత బిఎల్ఓ లకు అందించడం ద్వారా మీ యొక్క ఓటు హక్కును తొలగిపోకుండా ఈ యొక్క సర్ ప్రక్రియ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన ప్రజలకు వివరించారు.





# బాలల హక్కుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించరాదు

## పోక్సో కేసులు, బాల్య వివాహాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు








**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.**

బాలల హక్కుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించరాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బాలల హక్కుల పరిరక్షణ పై మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం, కార్మిక శాఖ, విద్యా శాఖ, పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యుడు ఉండవల్లి గాంధీ బాబు, శ్రీనివాసమూర్తి, పద్మలత , జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి శాఖ అధికారి పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. బాల కార్మికుల నిర్మూలన, బాల్య వివాహాల నిరోధం, పోక్సో కేసుల దర్యాప్తు, బాధితుల పునరావాసం, బాలల అక్రమ రవాణా నివారణ, టీనేజ్ ప్రెగ్నెన్సీ, గంజాయి కేసులు, పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి విద్యలో చేర్చడం వంటి అంశాలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. పోక్సో కేసుల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లు, బాధిత పిల్లలకు అందించిన పరిహారం, పునరావాస చర్యలు, జనన ధ్రువీకరణ పత్రాల జారీ, వివిధ శాఖల సమన్వయంపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. కార్పొరేట్ బిమరియు ప్రైవేటు విద్యాసంస్థల్లో బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు పరిశుభ్రమైన వసతి, సురక్షితమైన తాగునీరు, పారిశుధ్యం, నాణ్యమైన ఆహారం, ఆరోగ్య సేవలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణలో ఏ శాఖ నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించబోమని, జిల్లా స్థాయిలో గుర్తించిన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికతో పాటు తగిన సిఫారసులు సమర్పిస్తామని చైర్మన్ తెలిపారు. కమిషన్ సభ్యుడు ఉండవల్లి గాంధీ బాబు మాట్లాడుతూ బాలల రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి బాలుడి సంక్షేమం, భద్రత రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. సమావేశానంతరం బాల్య వివాహాల చట్టవిరుద్ధం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశం లో డి ఆర్ ఓ నరసింహులు, ఐసిడిఎస్ పిడి, డిఎం అండ్ హెచ్ ఓ, జిల్లా బాలల సంరక్షణ అధికారి, డీఈవో, ఎస్సీ, ఎస్టీ బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు, కార్మిక శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనసేన నిర్మాణ సారధుల దరఖాస్తుల గడువు 5వ తేదీ వరకు పొడిగింపు

## చంద్రగిరి జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్

**ప్రజా సీమ : చంద్రగిరి.**

జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ గడువును ఈ నెల 5వ తేదీ వరకు పొడిగించినట్లు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ తెలిపారు. పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సాగుతున్న ఈ ప్రక్రియకు క్షేత్రస్థాయి నుంచి భారీ స్పందన వస్తోందని, పార్టీ శ్రేణుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గడువును పెంచడం జరిగిందని వివరించారు. ఈ సమాచార సేకరణ ప్రక్రియను మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయం నుంచి రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తున్నారని దేవర మనోహర్ గుర్తుచేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వీర మహిళలు, జన సైనికులు అత్యంత ఉత్సాహంతో తమ దరఖాస్తులను సమర్పిస్తున్నారని చెప్పారు. పార్టీ బలోపేతానికి ఈ ప్రక్రియ ఎంతో కీలకమని, ఇందుకోసం నియమించిన పరిశీలకులు, కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. నాయకత్వ లక్షణాలు కలిగిన ప్రతి ఒక్కరినీ గుర్తించేందుకు అధినేత పవన్ కళ్యాణ్ కల్పిస్తున్న ఈ అద్భుతమైన అవకాశాన్ని చంద్రగిరి నియోజకవర్గంలోని జన సైనికులు, వీర మహిళలు, నాయకులు సద్వినియోగం చేసుకోవాలని దేవర మనోహర్ కోరారు. గడువు పొడిగించిన నేపథ్యంలో, ఆసక్తి గల వారంతా త్వరితగతిన తమ వివరాలను అందించి భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.




# తప్పిపోయిన 9 ఏళ్ల బాలికను రెండు గంటల్లోపు సురక్షితంగా గుర్తించిన తిరుమల పోలీసులు

కమాండ్ కంట్రోల్ సెంటర్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, బీట్ పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సమన్వయంతో ముమ్మర గాలింపు.

కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగింపు..

పోలీసు సిబ్బంది సేవలను అభినందించిన తల్లిదండ్రులు

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచన.

**ప్రజా సీమ :తిరుపతి.**

మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, కిష్టారం గ్రామానికి చెందిన నరసింహులు, లడ్డమ్మ దంపతులు తమ కుమార్తె అను షామిని (9) సంవత్సరాలుతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. వారు వెంకటాద్రి నిలయం (పిఎసి-5)లో బస చేస్తున్న సమయం లో బాలిక కనిపించకుండా పోయింది. సమాచారం అందుకున్న వెంటనే తిరుమల పోలీసులు అప్రమత్తమై, తిరుమల డీఎస్పీ పర్యవేక్షణలో కమాండ్ కంట్రోల్ సెంటర్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, బీట్ పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది సమన్వయంతో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసు సిబ్బంది అప్రమత్తత, సమన్వయం, వేగవంతమైన స్పందన ఫలితంగా బాలికను సమాచారం అందిన రెండు గంటల్లోపే సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. తమ కుమార్తెను క్షేమంగా తిరిగి అప్పగించినందుకు బాలిక తల్లిదండ్రులు తిరుమల పోలీసుల సేవలను హృదయపూర్వకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గాలింపు చర్యల్లో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు, ట్రాఫిక్, కమాండ్ కంట్రోల్ సెంటర్, టీటీడీ విజిలెన్స్ తదితర శాఖల సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., భక్తులకు పలు సూచనలు చేశారు:-



తిరుమలకు చిన్నపిల్లలు, వృద్ధులు, మానసిక పరిస్థితి సరిగా లేని వ్యక్తులతో వచ్చినప్పుడు వారి పేరు, చిరునామా, కుటుంబ సభ్యుల మొబైల్ నంబర్లు ఉన్న గుర్తింపు చీటీ లేదా ఐడీ కార్డును తప్పనిసరిగా ఉంచాలి.- రద్దీ ప్రాంతాల్లో చిన్నపిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలివేయరాదు.- కుటుంబ సభ్యులు ఒకరిపై ఒకరు నిరంతరం దృష్టి ఉంచాలి. - ఎవరైనా తప్పిపోయినట్లయితే ఆలస్యం చేయకుండా సమీప పోలీసు సిబ్బందికి సమాచారం ఇవ్వాలి లేదా అత్యవసర సేవల కోసం డయల్ 112కు వెంటనే ఫోన్ చేయాలి. భక్తుల భద్రతకు తిరుమల పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా సేవలందిస్తున్నారని, భక్తులు కూడా తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఇటువంటి ఘటనలను నివారించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ధ్వజావరోహణంతో వైభవంగా ముగిసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

## తొమ్మిది రోజుల దివ్యోత్సవాలకు పూర్ణాహుతి

**ప్రజా సీమ : అప్పలాయగుంట.**

అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి ధ్వజావరోహణంతో శాస్త్రోక్తంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాల ఆరంభంలో ధ్వజారోహణం సందర్భంగా ఆహ్వానించిన సకల దేవతలను, గరుడ పటాన్ని అవనతం చేసి వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా సాగనంపారు. ఈ ధ్వజావరోహణంతో తొమ్మిది రోజుల పాటు సాగిన దివ్యోత్సవాలు విజయవంతంగా పరిసమాప్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో డా.ఎ. శరత్, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరేంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఆలయ అధికారులు, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.






# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు న్యాయం చేయాలి

చనిపోయిన వారికి కోటి రూపాయలు

- హాస్పిటల్ లో వైద్యం చేసుకుంటున్న వారికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

- తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

**ప్రజా సీమ : తిరుపతి**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో 10 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి నష్టపరిహారం, క్షతగాత్రులకు రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటియుసి మరియు సిఐటియు మరియు ఐ ఎన్ టి యు సి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి మరియు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు రత్నకుమార్ లు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్లో జరిగిన ఘోర ప్రమాదం లో మరణించిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని అలాగే ప్రమాదంపై జ్యుడీషియల్ ఎంక్వైరీ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరింది. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేసి, ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలనివారు డిమాండ్ చేశారు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది. స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో 10 మంది కార్మికులు మరణించారు. ఈ ఘటనపై ఉక్కు మంత్రిత్వ శాఖ ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది, కానీ ఇప్పటివరకు ఎలాంటి నివేదిక ప్రకటించలేదు. ఫ్యాక్టరీల శాఖ కూడా ఈ ప్రమాదానికి గల కారణాలను నేటికీ వెల్లడించకపోవడం అన్యాయం. యాజమాన్యం నిర్లక్ష్యం వహించిందని ట్రేడ్ యూనియన్లు మరియు కార్మికులు నిస్సందేహంగా అనుమానాలు ప్రకటించాయి ఖర్చులను తగ్గించుకునే చర్యల్లో భాగంగా ఇనుప ద్రావణం ఉండే లాడిల్‌కు కనీసం కవర్‌ను కూడా ఉపయోగించలేదు. విధి విధానాల ప్రకారం ప్రమాదానికి ఆస్కారం ఉండే ప్రతీ డిపార్ట్‌మెంట్‌లో అంబులెన్స్‌లు ఉండాలి. ప్రమాదం జరిగిన రోజున ఎస్ ఎం ఎస్-1 వద్ద అంబులెన్స్ కూడా లేదు. తక్షణ చికిత్స కోసం ఆసుపత్రిలో కాలిన గాయాలకు చికిత్స చేసే యూనిట్ పనిచేయడం లేదు. అంటే భద్రతా ప్రమాణాలు ఎంత అధ్వానంగా ఉన్నాయో కార్మిక ప్రాణాలకు రక్షణ లేని పరిస్థితి ఎలా ఉన్నదో అర్థమవుతుందని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి ఈ ప్రమాదంలో 10 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని, యాజమాన్యం నిర్లక్ష్యమే ఈ ఘటనకు ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాలను పాటించకపోవడం, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న విభాగాల్లో అవసరమైన రక్షణ చర్యలు తీసుకోకపోవడం, అత్యవసర వైద్య సదుపాయాల లోపం వంటి అంశాలను ఫ్యాక్టరీ డైరెక్టర్ దృష్టికి అక్కడి కార్మిక సంఘాలు అనేకసార్లు తీసుకెళ్లారు అయినా ఫలితం లేని పరిస్థితి అందుకే ఈ ప్రమాదం జరిగింది . కాబట్టి ఈ ఘటనకు వారే బాధ్యులు అని







అన్నారు 2025 డిసెంబర్ 1న ఫ్యాక్టరీల శాఖ జారీ చేసిన భద్రతా మెరుగుదల నోటీసును కూడా యాజమాన్యం పట్టించుకోలేదని, సంబంధిత శాఖలు సకాలంలో స్పందించి ఉంటే ఈ ప్రమాదాన్ని నివారించవచ్చని ప్రమాదానికి సంబంధించిన పూర్తి నివేదికను వెంటనే విడుదల చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన భద్రతా చర్యలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. . ఈ నిరసన కార్యక్రమం కు ఏఐటియుసి తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి సిఐటియు నగర అధ్యక్షురాలు పి బుజ్జి లు అధ్యక్షత వహించడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జయ చంద్ర సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ సిపిఎం నగర కార్యదర్శి వేణుగోపాల్ మద్దతు ప్రకటించారు ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ శ్రీరాములు కత్తిరవి వైయస్ మణి శివ. సిహెచ్ శివకుమార్ కే వై రాజా గంగాధర్ జాన్ సిఐటియు నాయకులు సుమన్ వాసు ఈ ఎస్ కుమార్ సుజాత ఐ ఎన్ టి యు సి నాయకులు మురళి నరసింహమూర్తి. ఏఐటియుసి నాయకులు చంద్ర జయ చంద్ర శ్రీనివాసులు వెంకటేష్ సురేష్ బాబు ఏపీ బాల పద్మనాభరెడ్డి ప్రమీలమ్మ వాణి సెందిల్ పూర్ణ లక్ష్మణ రాము విజయమ్మ తదితరులు పాల్గొన్నారు నిరసన కార్యక్రమానికి మునుపు విశాఖ ప్రమాద ఘటనలో మరణించిన కార్మికులకు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.

# నకిలీ ఆధార్ కార్డులతో టీటీడీ గదుల అక్రమ బుకింగ్ అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

- టీటీడీ విజిలెన్స్ సమాచారంతో తిరుమల టౌన్ పోలీసుల విజయవంతమైన చర్య

- నలుగురు నిందితుల అరెస్ట్ 12 నకిలీ ఆధార్ కార్డులు, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం

- దళారులను ఆశ్రయించవద్దని శ్రీవారి భక్తులకు పోలీసుల విజ్ఞప్తి

**ప్రజా సీమ : తిరుపతి.**

తిరుమలలో సామాన్య భక్తులకు కేటాయించే టీటీడీ వసతి గదులను నకిలీ ఆధార్ కార్డులతో అక్రమంగా పొందుతూ, గదులు దొరకని భక్తులకు అధిక ధరలకు విక్రయించి అక్రమ లాభాలు పొందుతున్న నలుగురు సభ్యుల అంతర్రాష్ట్ర ముఠాను టీటీడీ విజిలెన్స్ సమాచారంతో తిరుమల టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. 02-07-2026న సి.ఆర్.ఓ. కార్యాలయం వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను టీటీడీ సిబ్బంది గుర్తించి పోలీసులకు అప్పగించారు. దర్యాప్తులో మొబైల్ యాప్‌ల ద్వారా నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసి టీటీడీ గదులను పొందడం, అనంతరం వాటిని రూ.2,000 నుంచి రూ.3,000 వరకు అధిక ధరలకు భక్తులకు విక్రయిస్తూ వచ్చినట్లు వెల్లడైంది. వారి సమాచారంతో మరో నిందితుడిని కూడా అరెస్టు చేశారు.

**- అరెస్టు చేసిన నిందితులు:**

1. ఎం. వేణుగోపాల్ (తెలంగాణ) 2. దొంత రవీంద్రబాబు (ఆంధ్రప్రదేశ్) 3. సంతోష్ కుమార్ (ఉత్తరప్రదేశ్) 4. టి. ఈశ్వర్ (తెలంగాణ)

**- స్వాధీనం:**

2 ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్లు 12 నకిలీ ఆధార్ కార్డులు డిజిటల్ ఆధారాలు ఈ ముఠా గత కొంతకాలంగా నకిలీ ఆధార్ కార్డులతో టీటీడీ గదులను అక్రమంగా పొందుతూ శ్రీవారి భక్తులను, టీటీడీని మోసం చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. నిందితులను గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ అక్రమ దందాను ఛేదించిన తిరుమల టౌన్ పోలీసులు, టీటీడీ విజిలెన్స్ అధికారులను తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మరియు టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ, ఐపీఎస్., అభినందించారు.

**శ్రీవారి భక్తులకు విజ్ఞప్తి:**

టీటీడీ వసతి గదులను అధికారిక కౌంటర్లు లేదా అధికారిక ఆన్‌లైన్ విధానాల ద్వారానే పొందాలి. దళారులు లేదా మధ్యవర్తులను ఆశ్రయించరాదు. ఎవరైనా అధిక ధరలకు గదులు విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే తిరుమల పోలీసులు లేదా టీటీడీ విజిలెన్స్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. భక్తులను మోసం చేసే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.





# ఎఐ సాయంతో డీప్‌ఫేక్ చిత్రాలు

## బాంబే హైకోర్టును ఆశ్రయించిన ప్రీతిజింతా

బాలీవుడ్ ప్రముఖ నటి ప్రీతి జింతా బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వాడి సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రాలు, మార్ఫింగ్ చేసిన అసభ్యకర కంటెంట్‌కు వ్యతిరేకంగా ఆమె కోర్టుకు వెళ్లింది. ఈ కంటెంట్‌ను ఇంటర్నెట్ నుండి పూర్తిగా తొలగించేలా అత్యవసర ఆదేశాలు ఇవ్వాలని ఆమె కోర్టును కోరారు. ఇక ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మాధవ్ జామదార్.. కంటెంట్‌ను వెబ్‌సైట్ల నుండి తొలగించడానికి ఒక సులువైన విధానాన్ని రూపొందించాలని ఇరు పక్షాలకు సూచించింది. కాగా దీనిపై తదుపరి విచారణ జూలై 6న జరగనుంది. ప్రీతి జింతా దాఖలు చేసిన ఈ వ్యాజ్యంలో గూగుల్, మెటా వంటి సోషల్ మీడియా సంస్థలతో పాటు డొమైన్ నేమ్ రిజిస్ట్రార్లను ప్రతివాదులుగా చేర్చారు. నటి తరఫు సీనియర్ అడ్వకేట్ వెంకటేష్ ధోండ్ వాదనలు వినిపిస్తూ.. రోజురోజుకూ ఈ డీప్‌ఫేక్స్ నాణ్యత పెరుగుతోందని, అందువల్ల తక్షణమే సదరు లింకులను తొలగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. మరోవైపు గూగుల్, మెటా సంస్థల తరఫు న్యాయవాదులు స్పందిస్తూ.. వివాదాస్పద లింకులను తొలగించడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే సాధారణ చట్టబద్ధమైన కంటెంట్‌ను ముందస్తుగా పర్యవేక్షించి బ్లాక్ చేయాలనే నిబంధనలు విధించవద్దని కోర్టును అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. సాధారణ కంటెంట్‌కు ఇబ్బంది లేకుండా, కేవలం అభ్యంతరకర లింకులను మాత్రమే తొలగించేలా ఒక ప్రాక్టికల్ ప్రోటోకాల్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు.



## మా ఇంటి బంగారం ఓ మంచి సినిమా - సమంతకు కంగ్రాట్స్ చెప్పిన లెనిన్ అఖిల్

అక్కినేని యంగ్ హీరో అఖిల్ నటిస్తున్న తాజా చిత్రం 'లెనిన్'. ఈ సినిమా జులై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు అఖిల్. ఇక చిత్ర ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ తాజా ఇంటర్వ్యూలో ఆయన టాలీవుడ్ రీసెంట్ ఇండస్ట్రీ హిట్ 'మా ఇంటి బంగారం' సినిమా గురించి అందులో సమంత నటన గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'లెనిన్' ప్రమోషన్స్ బిజీ వల్ల తాను ఇంకా 'మా ఇంటి బంగారం' సినిమా చూడలేదని, కానీ ఆ చిత్ర ట్రైలర్ చూశానని అఖిల్ వెల్లడించారు. ట్రైలర్ వైబ్ అద్భుతంగా ఉందని, చూసినప్పుడే ఇది కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని తనకు అనిపించిందని చెప్పారు. ఒక మంచి ఇంటికి కోడలిగా వెళ్లి, ఆ కుటుంబ సభ్యులందరితో బంగారం అనిపించుకోవాలనే చక్కటి ఫ్యామిలీ ఎలిమెంట్‌కు పవర్‌ఫుల్ యాక్షన్‌ను జోడించి సినిమాను చాలా కొత్త కాన్సెప్ట్‌తో, సహజంగా తెరకెక్కించారని ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా ఒక మహిళా ప్రధాన పాత్రతో ఆ స్థాయి యాక్షన్ సీన్స్ చేయించడం నిజంగా అద్భుతమని కొనియాడారు. ఈ చిత్రంలో సమంత పాత్రను అద్భుతంగా పండించిందని మెచ్చుకుంటూ, కంగ్రాట్స్ సామ్ అంటూ సమంతతో పాటు 'మా ఇంటి బంగారం' చిత్రబృందానికి అఖిల్ తన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విడాకుల తర్వాత కూడా అక్కినేని కుటుంబ సభ్యులతో, ముఖ్యంగా అఖిల్‌తో సమంతకు ఉన్న ఈ రిలేషన్ పరస్పర గౌరవం అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇకపోతే అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఇప్పటివరకు ఆశించిన స్థాయి విజయం అందుకోలేకపోయినా, కొత్త ఉత్సాహంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం లెనిన్ జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అఖిల్ తన కెరీర్, మూడు సంవత్సరాల విరామం, భవిష్యత్ ప్రణాళికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు సంవత్సరాలుగా తన నుంచి సినిమా రాకపోవడంతో అభిమానులు నిరాశ చెందారని అఖిల్ అన్నారు. ఇంత పెద్ద గ్యాప్ వచ్చినందుకు ముందుగా అభిమానులందరికీ క్షమాపణలు చెబుతున్నాను. కానీ ఇకపై సినిమాల మధ్య ఇంత విరామం ఉండదన్నాడు. వరుసగా సినిమాలు చేస్తాను. ఒకవేళ మళ్లీ ఇంత సమయం తీసుకుంటే మా ఇంటికొచ్చి నన్ను కొట్టండి. ఆ బాధ్యతను నేనే తీసుకుంటున్నాను అంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. గత కొద్ది రోజులుగా విశ్రాంతి లేకుండా పని చేస్తున్నా, అభిమానుల ప్రేమ, ఉత్సాహం నాకు కొత్త శక్తిని ఇచ్చాయి. ఈసారి నన్ను నమ్మండి అని ఆయన అన్నారు. దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న 'లెనిన్'లో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మించారు.


## ఆసక్తికరంగా సాగిన రావు బహదూర్'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని

మెప్పించిన దర్శకుడు వెంకటేశ్ మహా. ఇప్పుడాయన సత్యదేవ్‌తో కలిసి చేసిన ప్రయోగాత్మక చిత్రం 'రావు బహదూర్'. దీనికి మహేశ్‌బాబు స్వయంగా సమర్పకుడిగా వ్యవహరించడం.. ఇందులో సత్యదేవ్ భిన్న గెటప్పుల్లో కనిపించనుండటం.. టీజర్, ట్రైలర్లు ఆసక్తిరేకెత్తించేలా ఉండటంతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి అంచనాలేర్పడ్డాయి. 1968 – 1991 మధ్య కాలంలో సాగే కథ ఇది. రామప్ప రావు బహదూర్ (సత్యదేవ్) ఓ రాజవంశీకుడు. కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతూ జీవిత చరమాంకంలో ఉంటాడు. అతను కొన్ని నెలలకు మించి బతకడని డాక్టర్లు చెప్పినప్పటికీ.. వాళ్ల అంచనాల్ని తలకిందులు చేస్తూ నిక్షేపంగా జీవిస్తుంటాడు. అయితే, తీవ్రమైన మానసిక రుగ్మతలతో సతమతమవుతుంటాడు. ముఖ్యంగా అతన్ని ఓ అనుమానం పెనుభూతంలా పట్టిపీడిస్తుంటుంది. దాన్ని తీరిస్తే చాలు.. సంతోషంగా ప్రాణం వదిలేస్తానని తన మిత్రుడు, వ్యక్తిగత వైద్యుడు ఆచారి (వికాస్ ముప్పాల) దగ్గర మాట తీసుకుంటాడు. మరి అతనికున్న ఆ అనుమానమేంటి? దానివల్ల అతని చుట్టూ ఉన్న వాళ్లని ఎన్ని రకాలుగా ముప్పుతిప్పలు పెట్టాడు? అసలు రామప్ప గతమేంటి? రేణుక (దీపా థామస్)తో ప్రేమ, పెళ్లి ప్రయాణం ఎలా సాగింది? ఆమెకి దూరంగా రామప్ప ఒంటరిగా జీవించడానికి వెనకున్న కారణమేంటి? అన్నది సినిమా కథ. ఇదొక విభిన్నమైన సైకలాజికల్ డ్రామా. జీవిత చరమాంకంలో ఉన్న ఓ రాజవంశీకుడు తనకున్న అనుమానం అనే జబ్బుతో చుట్టూ ఉన్న వాళ్లని సైకలాజికల్‌గా ఆడుకుంటూ తన కోరికని ఎలా నెరవేర్చుకున్నాడన్నది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. పైకిది ఓ రాజవంశ కథలా కనిపించినా.. అంతర్లీనంగా సమాజంలో తరతరాలుగా గూడుకట్టుకుపోయిన వివక్షాపూరిత వ్యక్తిత్వాల గురించి చర్చిస్తుంది. ప్రధానంగా కుల వ్యవస్థ, రంగు, రక్తసంబంధాలు, వారసత్వ హోదాపై ఉన్న పిచ్చిని ఈ చిత్రం బలంగా ప్రశ్నిస్తుంది .




# హృతిక్, సుసానే విడాకులు

## భరణంగా 400 కోట్లు అంటూ వైరల్



హృతిక్ రోషన్, సుసానే ఖాన్ విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే.. విడాకుల తర్వాత సుసానే రూ.400 కోట్ల భరణం డిమాండ్ చేశారనే వార్తలు వైరల్ అయ్యాయి. వాటిపై ఆమె సోదరి ఫరాఖాన్ తాజాగా స్పందించారు. ఈ విడాకులు ఇరువర్గాల అంగీకారంతోనే జరిగాయని.. ఇప్పటికీ రెండు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. హృతిక్ సుసానే విడాకులపై సోషల్ మీడియాలో, బయటా పెద్ద రచ్చ జరిగింది. వారి వ్యక్తిగత జీవితంపై చాలా మంది రకరకాల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కానీ, వారిద్దరూ ఆ క్లిష్ట పరిస్థితిని ఎంతో గౌరవప్రదంగా, హుందాగా ఎదుర్కొన్నారు. ఇక.. సుసానే రూ.400 కోట్ల భరణం తీసుకున్నారన్న వార్తల్లో నిజం లేదు. భరణం తీసుకుని ఆమె మరింత ధనవంతురాలయ్యారని కామెంట్స్ చేస్తున్నారు. అవి చూసి నా మనసు ఎంతో బాధపడుతోంది. ఆ వార్తలు పచ్చి అబద్ధం అని స్పష్టం చేశారు. దీంతో ఈ వార్తలకు బ్రేక్ పడింది. హృతిక్ రోషన్, సుసానే ఖాన్ డిసెంబర్ 2014లో అధికారికంగా విడాకులు తీసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు (రెహాన్, హ్రిదాన్) ఉన్నారు. విడాకులు తీసుకున్నప్పటికీ.. తాము మంచి స్నేహితులుగా ఉంటూ తమ పిల్లల బాధ్యతలను చూసుకుంటున్నట్లు హృతిక్ తెలిపారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma